Filatex Fashions Ltd.

Date: August 17, 2026

To,

The General Manager
BSE Limited
P.J. Towers, Dalal Street,
Mumbai - 400 001

Listing Department,
National Stock Exchange Limited
Exchange Plaza, C-1, Block-G,
Bandra Kurla Complex, Bandra (E),
Mumbai - 400 051

Scrip Code: 532022

Trading Symbol: FILATFASH

Dear Sir/Madam,

Sub.: Newspaper Advertisement pertaining to Unaudited Financial Results (Standalone and Consolidated) for the Quarter ended on June 30, 2026.
Ref.: Regulation 47 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015.

Pursuant to Regulation 47 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, as amended, please find enclosed herewith copies of the newspaper advertisements pertaining to the Unaudited Financial Results (Standalone and Consolidated) of the Company for the quarter ended June 30, 2026.

The aforesaid advertisements were published on Sunday, August 16, 2026 in the following newspapers:

- Financial Express – English Edition
- Ninadam Telugu daily – Telugu Edition

Kindly take the same on your records.

Thanking you,

Yours faithfully,
For Filatex Fashions Limited

PRABHAT SETHIA
Digitally signed by PRABHAT SETHIA
Date: 2026.08.17 16:11:09 +05'30'

Prabhat Sethia
Managing Director & CFO
DIN: 00699415

1-8/40/SP/58-65, # 3rd Floor, Shilpa Layout GachiBowli,
Hyderabad - 500032. Phone: +91 40-49502180
www.filatexfashions.co.in, Email: unisox@yahoo.com
CIN No: L51491TG1994PLCO17158

Rating : SE2B

ISO 9001:2008 Certificated

DILIGENT INDUSTRIES LIMITED

CIN : L15490AP1995PLC088116,
Reg. Office: Dwarka Thirumala Raod, Denduluru Village and Mandal West Godavari, Andhra Pradesh - 534432,diligentinvestors@gmail.com, 08829-256088

STATEMENT OF STANDALONE UN-AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED 30TH JUNE, 2026

(Amount in INR Lakhs unless otherwise stated)

Sr. No.	PARTICULARS	Quarter ending 30-06-2026 Un-Audited	Quarter ending 31-03-2026 Audited	Quarter ending 30-06-2025 Un-Audited	Year ending 31-03-2026 Audited
1	Total Income from Operations (net)	3,016.76	2,986.24	4,151.64	15297.37
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional etc)	119.29	70.93	107.97	349.62
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional, Extraordinary items)	119.29	70.93	107.97	349.62
4	Net Profit / (Loss) for the period after tax (after Exceptional, Extraordinary items)	89.27	35.4	80.8	252.33
5	Total Comprehensive Income for the period	89.27	35.4	80.8	252.33
6	Equity Share Capital	2384.31	2384.31	2384.31	2384.31
7	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year	-	-	-	4318.84
8	Earnings Per Share (of Rs. 10/- each) (for continuing and discontinued operations) -				
	1. Basic:	0.04	0.01	0.03	0.11
	2. Diluted:	0.04	0.01	0.03	0.11

Note:
The above is an extract of the detailed format of Quarterly Unaudited Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Results are available on the website of the Stock Exchange at www.bseindia.com and the listed entity at www.diligentindustries.com.

For DILIGENT INDUSTRIES LIMITED
Sd/-
BHANU PRAKASH VANKINENI
Managing Director
DIN - 00919910

Place : Denduluru
Date : 14-08-2026

TMT (INDIA) LIMITED

CIN NO: L99999TG1976PLC002002
Registered Office: A-28, 2nd Floor, Journalist Colony, Road No.70, Jubilee Hills, Hyderabad, TG- 500033 IN
E-mail: cstmtindia@gmail.com, Website: www.tmtindia.in,Ph: 040-23204088

UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED, JUNE 30, 2026

In compliance with Regulation 33 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 (“Listing Regulations”), the Unaudited Standalone Financial Results of TMT (India) Limited (“the Company”) for the quarter ended June 30, 2026 (“Financial Results”) were reviewed by the Audit Committee and subsequently approved by the Board of Directors of the Company at their respective Meetings held on August 14,2026. Sathish Ramdeni & Co., Chartered Accountants, Statutory Auditors of the Company have issued the limited review report.

The Financial Results along with the limited review report are available on the website of Stock Exchanges at www.bseindia.com and also on the Company’s webpage www.tmtindia.in.

In compliance with Regulation 47 of the Listing Regulations, we hereby notify that the same can also be accessed by scanning the following Quick Response (QR) code:

For TMT (India) Limited
Sd/-
TG Veera Prasad
Managing Director
DIN: 1557951

Place: Hyderabad
Date : 14-08-2026

AMBICA AGARBATHIES AROMA & INDUSTRIES LIMITED

CIN:L24248AP1995PLC020077
Regd Office : Sankar Towers, Power pet, Eluru, West Godavari Dist Andhra Pradesh-534002,

EXTRACT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE FIRST QUARTER ENDED 30.06.2026 (Rs. In Lakhs)

SL No	PARTICULARS	QUARTER ENDED 30-06-2026 Unaudited	QUARTER ENDED 31-03-2026 Audited	QUARTER ENDED 30-06-2025 Unaudited
1	Total income from operations (net)	2663.22	2565.92	3188.15
2	Net Profit / (Loss) for the period (before tax, exceptional and/or Extraordinary items)	147.7	136.67	151.71
3	Net Profit / (Loss) for the period before tax (after exceptional and/or Extraordinary items)	147.7	136.67	151.71
4	Net Profit / (Loss) for the period after tax (after exceptional and/or Extraordinary items)	110.53	81.59	113.53
5	Total comprehensive income for the period [comprising profit / (loss) for the period (after tax) and other comprehensive income (after tax)]	110.53	25.91	113.53
6	Equity Share Capital	1717.74	1717.74	1717.74
7	Other Equity (excluding Revaluation Reserve)	-	-	-
8	Earnings per share (before extraordinary items) (of Rs. 10/- each)			
	(a) Basic	0.64	0.15	0.66
	(b) Diluted	0.64	0.15	0.66

Note: The above is an extract of the detailed format of Quarterly /Annual Financial Results filed with the Stock Exchanges under regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly / Annual Financial Results are available on the Stock Exchange website.

For Ambica Agarbathies Aroma & Industries Limited
sd/-
Ambica Krishna
Chairman and Managing Director

Place: Eluru
Date : 14-08-2026

ADITYA ISPAT LIMITED

www.adityaispat.com,email:info@adityaispat.com **CIN:L27109TG1990PLC012099**
Plot No: 20 Phse V, IDA, Jeedimetla, Hyderabad - 500055 Phone: +914023773675.

UNAUDITED STANDALONE STATEMENT OF PROFIT AND LOSS FOR THE QUARTER ENDED 30TH JUNE, 2026 (Rs.In Lakhs)

Sl. No.	PARTICULARS	Quarter Ended 30-06-2026 Unaudited	Quarter Ended 31-03-2026 Audited	Quarter Ended 30-06-2025 Unaudited	Year Ended 31-03-2026 Audited
1	Total Income From Operations	753.10	938.58	653.39	3280.82
2	Net Profit /Loss for the Period(before tax and Exceptional items)	(110.89)	(677.29)	(98.43)	(968.38)
3	Net Profit /Loss for the Period after tax (after Exceptional items)	(110.89)	(677.29)	(98.43)	(968.38)
4	Total Comprehensive Income for the period (Comprising Profit/(loss) for the period (after tax) and other comprehensive income (after tax)	(82.72)	(508.84)	(94.35)	(855.70)
5	Paid-up equity share capital (face value of Rs. 10/- Each/-)	535	535	535	535
6	Reserves (excluding Revaluation Reserves as shown in the Audited Balance Sheet of the Previous Year)	-	-	-	(610.58)
7	Earnings Per Share (EPS) (FV of Rs. 10/- each) (not annulised) (for continuing and discontinued operations)				
	Basic in Rs. Per Share.	(1.55)	(9.55)	(1.76)	(16.03)
	Diluted in Rs. Per Share.	(1.55)	(9.55)	(1.76)	(16.03)

NOTE:
1. The above Unaudited results were reviewed by the audit committee and approved by the Board of Directors in their meeting held on 14th August, 2026 .The Statutory Auditors of the Company have carried out a Limited Review of the above financial results.
2. Accordingly Previous period/year figures have been re-grouped/rearranged to confirm to the classification of current period, whereever necessary.
3. The above is an extract of the detailed format of quarterly ended 30.06.26. Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations. 2015.The full format of the Financial Results for the said quarter and year end are available on the Stock Exchanges website.www.bseindia.com. The same is also available on the Company website: www.adityaispat.com.The same can be also accessed by scanning a quick response (QR) Code given below.

For ADITYA ISPAT LIMITED
Sd/-
ADITYA CHACHAN
MANAGING DIRECTOR
DIN 10349309

Place : Hyderabad
Date :14-08-2026

BLUE CLOUD SOFTECH SOLUTIONS LIMITED

Blue Cloud Softech Solutions Ltd.
Think Big | AI-First

Regd Office: Plot No. 38, 5th Floor Software Units Layout, Hitech City, Madhapur, Hyderabad, Telangana, India, 500081. **CIN: L72200TG1991PLC013135**

Extract of Unaudited Standalone & Consolidated Financial Results for the Quarter Ended 30.06.2026

(Rs in Lakhs except for EPS)

S. No	Particulars	Standalone			Consolidated		
		Quarter Ended		Year Ended	Quarter Ended		Year Ended
		30.06.2026 Unaudited	30.06.2025 Unaudited	31.03.2026 Audited	30.06.2026 Unaudited	30.06.2025 Unaudited	31.03.2026 Audited
1	Total Income from Operations (net)	14,448.63	15,437.91	63,702.15	29,251.66	20604.80	1,00,190.09
2	Net Profit /(Loss) for the period(before tax, and Exceptional items)	1,519.88	1,807.17	6,733.86	2,388.40	1954.01	8,953.62
3	Net Profit/(loss) for the period before tax (after Exceptional items)	1,519.88	1,807.17	6,733.86	2,388.40	1954.01	8,953.62
4	Net Profit /(Loss) for the period after tax(after Exceptional items)	1,151.42	1,329.07	4,384.69	1,795.17	1439.20	6,049.51
5	Total comprehensive income for the period [comprising Profit/(loss) for the period(after tax) and other comprehensive income (after tax]	1,159.86	1,327.04	4,900.62	2,050.48	1,436.30	6,827.62
8	Earning per share						
	Basic EPS (Rs.)	0.15	0.30	0.82	0.23	0.33	1.13
	Diluted EPS (Rs.)	0.15	0.30	0.82	0.23	0.33	1.13

Note: The above is an extract of the detailed format of Financial results quarterly ended 30-06-2026, filed with the stock exchanges under regulation 33 of SEBI(LODR) regulations,2015 on 14-08-2026. The full format of the Financial results quarterly ended 30-06-2026 are available on the BSE Limited (BSE) website (www.bseindia.com) and on company's website (www.bluecloudsoftech.com)

For BLUE CLOUD SOFTECH SOLUTIONS LIMITED
JANAKI YARLAGADDA
Director
DIN: 02129823

Place : Hyderabad
Date : 14-08-2026

“IMPORTANT

Whilst care is taken prior to acceptance of advertising copy, it is not possible to verify its contents. The Indian Express Limited cannot be held responsible for such contents, nor for any loss or damage incurred as a result of transactions with companies, associations or individuals advertising in its newspapers or Publications. We therefore recommend that readers make necessary inquiries before sending any monies or entering into any agreements with advertisers or otherwise acting on an advertisement in any manner whatsoever. Registered letters are not accepted in response to box number advertisement.”

Filatex Fashions Ltd

(CIN- L51491TG1994PLC017158) Reg. Off: D. No 1-80-40-SP-58-65, Shilpa Homes Layout, Gachibowli, K.V. Rangareddy, SeriLingampally, Telangana, India, 500032 Email: unisox@yahoo.com

EXTRACT OF STANDALONE AND CONSOLIDATED AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED ON JUNE 30, 2026

(Rupees in Lacs)

Sl No	Particulars	STANDALONE				CONSOLIDATED			
		Quarter Ended			Year Ended	Quarter Ended			
		30.06.2026 (Un Audited)	31.03.2026 (Audited)	30.06.2025 (Un Audited)	31.03.2026 (Audited)	30.06.2026 (Un Audited)	31.03.2026 (Audited)	30.06.2025 (Audited)	31.03.2026 (Audited)
1	Revenue from Operations	1,999.74	2,207.80	4,497.53	11219.33	1,999.74	2,295.65	4 ,622.46	11,544.23
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or extraordinary items)	41.30	40.18	168.96	372.84	41.26	39.81	170.97	376.52
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or extraordinary items)	41.30	40.18	168.96	372.84	41.26	39.81	170.97	376.52
4	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or extraordinary items)	30.91	32.68	141.23	280.49	30.87	31.36	142.72	283.21
5	Total Comprehensive Income for the period (Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	30.91	32.68	141.23	280.49	30.87	31.36	142.72	283.21
6	Paid up Equity Share Capital (Face Value Rs. 10/- Each)	83,340.73	83,340.73	83,340.73	83,340.73	83,340.73	83,340.73	83,340.73	83,340.73
7	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year	1,48,106.53	1,47,826.04	1,47,826.04	1,47,826.04	1,48,113.74	1,47,830.57	1,47,830.57	1,47,830.57
8	Earnings Per Share (of Rs. 10/- each) (For continuing operations*)	0.0004	0.0004	0.0017	0.0034	0.0004	0.0004	0.0020	0.0034
	Basic & diluted	0.0004	0.0004	0.0017	0.0034	0.0004	0.0004	0.0020	0.0034

Common Notes to above results:
1. The standalone and consolidated financial results for the quarter ended 30 June 2026 have been reviewed by the Audit Committee and approved by the Board of Directors at their respective meetings held on 14 August 2026 and reviewed by the Statutory Auditors as required under the Listing Regulations.
2. The financial results have been prepared in accordance with Ind AS prescribed under Section 133 of the Companies Act, 2013 and other applicable accounting principles and practices.
3. The Company operates in a single reportable segment, i.e. manufacturing and trading of textile goods, in accordance with Ind AS 108.
4. The financial statements for FY 2024-25 and financial information for the quarters ended 30 June 2025 and 30 September 2025 were audited/reviewed by the previous auditor.
5. The consolidated financial results include the financial results of a subsidiary, based on financial statements and audit report furnished by the Management.
6. No provision for gratuity liability has been made for the quarter ended 30 June 2026, as the Management is reassessing the liability and its consequential impact, if any.
7. Previous period figures have been regrouped/reclassified wherever necessary.
8. The results are available on BSE Limited's www.bseindia.com and NSE Limited's website at www.nseindia.com and the Company's website www.filatexfashions.co.in.

For and on behalf of the Board,
Filatex Fashions Limited
SD/-
Prabhat Sethia
Managing Director & CFO
DIN: 00699415

Place: Hyderabad
Date: August 16, 2026

NOVA AGRITECH LIMITED

NOVA AGRITECH LIMITED

Registered Office: Sy.No. 251/A/1, Singannaguda Village, Mulugu Mandal, Siddipet District, Telangana- 502 279. CIN: L01119TG2007PLC053901

EXTRACT OF STANDALONE AND CONSOLIDATED UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED JUNE 30, 2026

Rs. In Lakhs

Sl. No.	PARTICULARS	STANDALONE				CONSOLIDATED			
		Quarter Ended 30-06-2026 Unaudited	Quarter Ended 31-03-2026 Audited	Quarter Ended 30-06-2025 Unaudited	Year Ended 31-03-2026 Audited	Quarter Ended 30-06-2026 Unaudited	Quarter Ended 31-03-2026 Audited	Quarter Ended 30-06-2025 Unaudited	Year Ended 31-03-2026 Audited
1	Total Income from Operations	2,222.19	2,174.21	1,262.49	8,241.09	6,015.30	5,591.84	4,684.02	26,176.30
2	Net Profit (before Tax, Exceptional and/or Extraordinary items)	148.88	59.90	47.05	426.42	390.43	88.86	391.33	1,768.21
3	Net Profit before tax (after Exceptional and/or Extraordinary items)	148.88	59.90	47.05	426.42	390.43	88.86	391.33	1,768.21
4	Net Profit after tax (after Exceptional and/or Extraordinary items)	136.49	37.03	47.30	393.92	324.82	22.04	324.54	1,283.84
5	Total Comprehensive Income [Comprising Profit after tax and Other Comprehensive Income (after tax)]	136.49	45.13	47.30	402.03	324.82	22.96	324.54	1,282.32
6	Paid up Equity Share Capital	1,850.40	1,850.40	1,850.40	1,850.40	1,850.40	1,850.40	1,850.40	1,850.40
7	Other Equity	-	-	-	16,093.49	-	-	-	21,410.17
8	Earnings Per Share (Not Annualised): (Face Value of Rs.2/- Per Equity Share)								
	a) Basic (in Rs.)	0.15	0.04	0.05	0.44	0.36	0.02	0.36	1.43
	b) Diluted (in Rs.)	0.15	0.04	0.05	0.44	0.36	0.02	0.36	1.43

Notes:
1). The above financial results were reviewed and recommended by the Audit Committee and approved by the Board of Directors at its meeting held on 14th August 2026. The Statutory Auditors have carried out a Limited Review of the results for the quarter ended 30th June 2026.
2) Figures for the corresponding previous periods are re-arranged, wherever necessary, to conform to the figures of the current period.
3). The above is an extract of the detailed format of Unaudited Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 for the quarter ended 30th June, 2026.The full format of the Quarterly Financial Results is available on company's website at “www.novaagri.in and the stock exchange's website, www.bseindia.com and www.nseindia.com

For Nova Agritech Limited
Sd/-
Kiran Kumar Atukuri
Managing Director
DIN: 08143781

Place : Hyderabad
Date : 14-08-2026

పేదల చిరకాల స్వప్నం సొంతింటి కల సాకారం

- గొల్లగూడలో 552 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 15(నినాదం): పేదల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను సాకారం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్లగొండ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న అనంతరం నల్లగొండ పట్టణంలోని గొల్లగూడ ప్రాంతంలో నిర్మించిన 552 డబుల్ బెడ్‌రూం ఇండ్లను ప్రారంభించడమే కాకుండా, లబ్ధిదారులకు గృహప్రవేశం చేయించారు. అంతేకాక అక్కడే ఏర్పాటుచేసిన సమావేశంలో లబ్ధిదారులందరికీ ఇంటి కేటాయింపు ఉత్తర్వులను పంపిణీ చేశారు. మాట్లాడుతూ 552 మంది లబ్ధిదారులకు ప్రతి కుటుంబానికి ఇంటి అవసరాల కోసం రూ.10 వేల చొప్పున తన సొంత నిధులతో ఆర్థిక సాయం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలివేసిన డబుల్ బెడ్‌రూం ఇళ్లకు మరమ్మతులు చేయించి పేదలకు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇళ్లతో పాటు సీసీ రోడ్లు, డ్రైనేజ్, నీటి కనెక్షన్లు వంటి మౌలిక వసతులను కూడా కల్పించామని చెప్పారు. తిప్పర్తి--మునుగోడు రోడ్డు, మిర్యాలగూడ రోడ్డు, దుప్పలపల్లి రోడ్డు, దేవరకొండ రోడ్డు లలో స్థలాలను పరిశీలించడం జరిగిందని, అర్హులైన పేదలకు 75 గజాల స్థలం ఇచ్చి రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.గత ఏడాది సుమారు 700 మంది లబ్ధిదారులకు రూ.5 లక్షల చొప్పున ఇళ్లు నిర్మించి ఇచ్చామని చెప్పారు. కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ,డిప్యూటీ మేయర్ అబీద్ అలీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అఫీస్ ఖాన్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్డీవో అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ లోకే లాల్ రాజ్ కుమార్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్ పరుశురాం, స్థానిక కార్పొరేటర్ జ్ఞానేశ్వర్ మాజీ జెడ్పీసీ గుమ్మల మోహన్ రెడ్డి, గృహ నిర్మాణ అధికారి డి వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

9 భద్రతా ఫీచర్లతో స్మార్ట్ రేషన్‌కార్డులు

- ముఖ్యమంత్రి నుండి సాధారణ పౌరుడి వరకు సన్నబియ్యమే తింటున్నారు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 15(నినాదం): రాబోయే కాలంలో పేదవారికి మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 3.40 కోట్లమందికి ప్రతి ఒక్కరికి కేజీ 50 రూపాయలు పైగా విలువ చేసే నాణ్యమైన 6 కేజీల సన్న బియ్యం ఉచితంగా ఇస్తున్నాం. నల్లగొండ జిల్లాలో నూతనంగా 81279 రేషన్ కార్డులు ఇవ్వడం ద్వారా 2,38,171 మందికి లబ్ధి చేకూరిందని అన్నారు.నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు అర్హత ఉండాలంటే రేషన్ కార్డు ఉండాలని, ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని. తెలిపారు. ప్రతి రేషన్ కార్డుదారుకు సన్నబియ్యం ఇస్తున్నామని చెప్పారు.నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత పది ఏండ్లు రేషన్ కార్డులు ఇవ్వలేదని, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు, ప్రభుత్వం ప్రతి ఒక్కరూ తినేలా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ సి శంకర్ నాయక్, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ హఫీజ్ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీఓ అశోక్ రెడ్డి, డి.ఎస్.ఓ వెంకటేశ్వర్లు, డిఎం రాంపతి నాయక్, చౌకధర దుకాణాల డీలర్లు పాల్గొన్నారు.

రేషన్‌కార్డుల పంపిణీతో పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా

- ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలకు అండగా ఉంటా..
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ, ఆగస్టు 15 (నినాదం): రేషన్ కార్డుల పంపిణీలో ప్రజా ప్రభుత్వం అర్హులైన నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ,జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో పేదలకు కొత్త రేషన్ కార్డులు, ఇళ్లు, సంక్షేమ పథకాలు అందని పరిస్థితి ఏర్పడి ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని అన్నారు. రేషన్ కార్డులు లేక అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు అందించడం సంతోషకరమైన విషయమని నాయిని అన్నారు. కొత్త రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేయడం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరువవుతాయని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, ఉచిత విద్యుత్ సహా అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో తొలి విడతగా 3,500 ఇళ్లు, రెండో విడతగా మరో 2,000 ఇళ్లను మంజూరు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగించేలా ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుంటోందని, పేద, బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి ఫోటోపై కొందరు రాజకీయ విమర్శలు చేయడాన్ని నాయిని తప్పుబట్టారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ప్రభుత్వాన్ని గుర్తు చేసుకోవడంలో తప్పేమీ లేదన్నారు. గత పదేళ్లలో ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారో ప్రజలు ప్రశ్నించాల్సిన సమయం వచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండు స్వల్పకాలంలోనే అనేక హామీలను అమలు చేసిందని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా అభివృద్ధిలో ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సహకారం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంతో జిల్లా వేగంగా ముందుకు సాగుతోందని నాయిని తెలిపారు. రాబోయే కాలంలో మిగిలిన హామీలను, సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రభుత్వం పూర్తి చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ రవి, ఆర్డీఓ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రధాన న్యాయమూర్తి జే. జీవన్ కుమార్

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జే. జీవన్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. న్యాయవ్యవస్థ ద్వారా ప్రజలకు న్యాయం అందించడంలో న్యాయవాదులు, సిబ్బంది మరింత బాధ్యతతో పనిచేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, గవర్నమెంట్ ప్లీడర్ బొట్ల సుధాకర్, అడ్వొకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎ. రాములు, పీపీ ఏడుబాపుల శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. అక్షయ, అడిషనల్, అసిస్టెంట్ జీపీలు బల్లా మహేందర్, ఇందారపు శివకుమార్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితారాణి, సూపరింటెండెంట్ రఘురాం, సదానందం తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి స్మార్ట్ రేషన్‌కార్డులను అందజేస్తాం

- ఎమ్మెల్యే నాగరాజు



హనుమకొండ ఆగస్టు 15, (నినాదం): అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం మరో ప్రతిష్ఠాత్మక సంక్షేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం హన్మకొండలోని అంబేద్కర్ భవన్ లో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య గార్లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే పేదల ముఖంలో చిరునవ్వులు పూయిస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలతో ప్రతి కుటుంబానికి ఆర్థిక పోరాటానిచ్చిన ఘనత ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తాజాగా శనివారం నుంచే లబ్ధిదారులకు ఉచిత స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ శ్రీకారం చుట్టడం రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ నిబద్ధతకు అద్దం పడుతోందన్నారు. కొత్తగా అర్హత పొందిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని చెప్పారు. పేద కుటుంబాల ఆహార భద్రతను మరింత బలోపేతం చేస్తూ, ప్రజాపంపిణీ వ్యవస్థ ప్రయోజనాలను కొత్తగా అర్హత పొందిన ప్రతి కుటుంబానికి చేరవేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయి, నాయకులు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బండి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నియోజకవర్గవ్యాప్తంగా పతాకావిష్కరణ

కూకట్‌పల్లి, ఆగస్టు 15 (నినాదం) : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అల్లాపూర్, మోతీనగర్, ప్రశాంతి నగర్, కూకట్‌పల్లి, దయార్‌గూడ, కేపీహెచ్‌బీ రోడ్ నంబర్1, భరత్ నగర్ మార్కెట్, కైతలాపూర్‌లోని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, బాలానగర్, ఓల్డ్ బోయినపల్లి, హస్మత్‌పేట్, కేపీ హెచ్‌బీ ఫోరంమాల్ సమీపంలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ ప్రాంతాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను ఈ సందర్భంగా ఘనంగా స్మరించుకున్నారు. దేశ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మనందరి ప్రథమ కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవం

- కార్గిల్ యుద్ధ వీరుడు హవిల్దార్ మహ్మద్ రహమతుల్లాకు సన్మానం



మహబూబ్‌నగర్, ఆగస్టు 24, (నినాదం): యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మహబూబ్‌నగర్ ప్రాంతీయ కార్యాలయంలో భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత దేశభక్తి, ఉత్సాహం మరియు గౌరవప్రదమైన వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ ఐక్యతా స్ఫూర్తిని చాటుతూ, దేశ స్వేచ్ఛ, సార్వభౌమత్వాల పరిరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించేలా ఈ కార్యక్రమం సాగింది. తొలుత యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మహబూబ్‌నగర్ రీజినల్ హెడ్ డి. వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, అనంతరం సిబ్బంది అంతా కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డి. వెంకటేశ్వర్లు స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టతను వివరించడంతో పాటు, ఆర్థిక సమ్మిళితం, వినియోగదారుల కేంద్రిత బ్యాంకింగ్ సేవలు మరియు సామాజిక అభివృద్ధి కార్యక్రమాల ద్వారా దేశ నిర్మాణంలో బ్యాంక్ అందిస్తున్న నిరంతర సేవలను, నిబద్ధతను నొక్కి చెప్పారు. స్వాతంత్ర్య వేడుకలతో పాటే 1999 కార్గిల్ యుద్ధంలో భారత సాయుధ దళాల ధైర్యసాహసాలు, త్యాగాలను స్మరిస్తూ కార్గిల్ విజయ్ దివస్‌ను కూడా పురస్కరించుకున్నారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో దేశాన్ని కాపాడిన వీర జవాన్లకు ఈ వేదిక ద్వారా సముచిత నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట కార్గిల్ యుద్ధ వీరుడు హవిల్దార్ మహ్మద్ రహమతుల్లాను ఆయన అసమాన దేశసేవ, అంకితభావానికి గుర్తింపుగా ఘనంగా సన్మానించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం రీజినల్ అస్యూరెన్స్ హెడ్ ఎ. మురళీకృష్ణ మాట్లాడుతూ, సాయుధ దళాల త్యాగాలను కొనియాడుతూ, దేశం పట్ల అంకితభావం, ప్రేమ, ఐక్యతకు నిదర్శనంగా నిలిచిన ఒక యుద్ధ వీరుడిని సత్కరించుకోవడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. ఉద్యోగులందరూ కూడా తమ వృత్తిపరమైన బాధ్యతలను అదే విధమైన నిబద్ధత, నిజాయితీలతో నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రాంతీయ కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య సమరయోధులకు, సాయుధ దళాలకు శ్రద్ధాంజలి ఘటించారు. చివరగా కృతజ్ఞతా వందనంతో పాటు అత్యుత్తమ సేవ, నిజాయితీ, సామాజిక బాధ్యతలతో దేశ సేవను కొనసాగిస్తామని బ్యాంక్ వర్గాలు పునరుద్ఘాటించడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

హైదరాబాద్ ఎస్‌బీఐ ప్రధాన కార్యాలయంలో

ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

హైదరాబాద్, ఆగస్టు 24, (నినాదం): హైదరాబాద్‌లోని కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థానిక ప్రధాన కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ నీలేష్ ద్వివేది జాతీయ జెండాను ఆవిష్కరించగా, హాజరైన వారంతా జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించిన నీలేష్ ద్వివేది, త్రివర్ణ పతాకం భారత విశిష్ట వారసత్వానికి, లక్షలాది మంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు మరియు నూట నలభై కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలకు ప్రతీక అని పేర్కొన్నారు. స్వాతంత్ర్యంతో పాటు బాధ్యత కూడా పెరుగుతుందని, దేశ ప్రగతితో ఎస్‌బీఐ ప్రస్థానం ముడిపడి ఉందని ఆయన వివరించారు. నేడు భారత్ ఆత్మవిశ్వాసం, ఆశయాలతో ముందుకు సాగుతున్న తరుణంలో, ఖాతాదారుల మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఎస్‌బీఐ కూడా ఆధునిక సాంకేతికతతో రూపాంతరం చెందుతోందని చెప్పారు. ముఖ్యంగా 'యోనో' (యోనో) వంటి డిజిటల్ సేవలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం ద్వారా కస్టమర్ అనుభవాన్ని, పనితీరును మెరుగుపరుస్తూ బ్యాంక్ సమర్థవంతంగా ముందుకు సాగుతోందని వెల్లడించారు. ఎస్‌బీఐ ఉద్యోగులు మరింత అంకితభావంతో పనిచేసి సంస్థను మరింత బలోపేతం చేయాలని, భవిష్యత్ భారత అవసరాలకు అనుగుణంగా బ్యాంక్‌ను నిలపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో భాగంగా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు సాంప్రదాయ నృత్యాలు ప్రదర్శించగా, వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను, వారి పిల్లలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ రష్మి ద్వివేది, జనరల్ మేనేజర్లు సతీష్ కుమార్, రణవిజయ్ ప్రతాప్, డిప్యూటీ జనరల్ మేనేజర్లు, ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎస్.వి సుబ్బయ్య

హైదరాబాద్, ఆగస్టు 24, (నినాదం): 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సిటీ సివిల్ కోర్టు ఆవరణలో జ్యూడిషియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి ఎస్.వి. సుబ్బయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ సమగ్రత, ఐక్యత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సూర్యనారాయణ, వజ్రం,సాయి కుమార్, ప్రసాద్, సురేందర్, ఉదయ్, వర్మ, కృష్ణ యాదవ్, నరేష్ యాదవ్, రాకేష్, మనీష్, చైతన్య, సంధ్యారాణి, స్వప్న, సుధ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

చింతపల్లి, ఆగస్టు 15 (నినాదం) : మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ పదాల విజయలక్ష్మి, స్థానిక గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో సుజాత, మాల్ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద చైర్మన్ దంతం అలివేలు సంజీవరెడ్డి, పిఎసిఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై ముత్యాల రామ్మూర్తి, ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిడిపిఓ సక్కుబాయి, ప్రాథమిక ఆరోగ్య కార్యాలయం వద్ద డాక్టర్ శ్రీదేవి, రైతు వేదిక వద్ద ఏవో శ్రావణ కుమారి, విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఏఈ మురళీకృష్ణ, ఎంఆర్సి బిల్డింగ్ వద్ద ఎంఈఓ నీరుడు అంజయ్య, వెలుగు కార్యాలయం వద్ద మండల సమాఖ్య అధ్యక్షురాలు మానుపాటి మమత, తదితరులు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు